**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 22 జూలై, 2021.

## మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో ఉన్న మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలి

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి నాలుగు నెలల జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలను మరియు ఈ రెండు మండలాల పరిధిలోని 21 గ్రామాలను కలిపి మంగళగిరి – తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గతంలో ఈవోలకు, గ్రామ కార్యదర్శులకు పంచాయతీ నిధులు ఖర్చు చేయడానికి చెక్కు పవర్ ఉండేది. ప్రస్తుతం వారికి ఆ చెక్కు పవర్ రద్దు చేయడంతో పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదు.

కొత్తగా ఏర్పాటుచేసిన కార్పొరేషన్ కూడా జీతాలు చెల్లించడం లేదు. ఫలితంగా కార్పొరేషన్‌లో కలిసిన 21 గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదు. ఈ మున్సిపాలిటీ పరిధిలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదు.

అలాగే మంగళగిరి మండలంలో పనిచేస్తున్న ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి జీతాలు చెల్లించడం లేదు.

అందువల్ల ప్రభుత్వం వెంటనే మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్ నుండి విలీన గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి